T MEDIA

# ఆద్రిత

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )

రైతు బలం... దేశం బలం

గురువారం

3 సెప్టెంబర్ 2026

- సంపుటి : 01
- సంచిక : 01
- తేదీ : 03-09-2026 శ్రావణం
- పేజీలు : 08



వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకం | మార్కెట్ ధరలు

## పోలంలో డబ్బులు పండిస్తున్నట్టే..

### సూపర్ ఐడియా రైతన్నా



**2026 సెప్టెంబర్ 3 :** సాధారణంగా రైతులు ఒక పంట దిగుబడి కోసం చాలా కాలం ఎదురుచూడాల్సి వస్తుంది. ఈ సుదీర్ఘ కాలంలో ఆదాయం లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు. అయితే, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఎర్రబాలెం గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వరరావు ఈ సంప్రదాయ విధానానికి భిన్నంగా వినూత్న సాగు పద్ధతులను అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

### వెంకటేశ్వరరావు వినూత్న సాగు

- 2 ఎకరాల్లో దశలవారీ సాగు
- 1 ఎకరంలో 8 నెలల కాలపరిమితి ఉన్న చామదుంప
- మరో 1 ఎకరంలో 6 రకాల ఆకుకూరలు
- చుక్కకూర, పాలకూర, తోటకూర, గోంగూర, కొత్తిమీర, పుదీనా
- 2–5 సెంట్ల విస్తీర్ణంలో చిన్న కమతాలుగా సాగు
- ఒక పంట కోత పూర్తయ్యే లోపే మరో పంట కోతకు సిద్ధం
- రోజువారీ ఆదాయం – రైతు చేతిలో నగదు
- మంగళగిరి మార్కెట్‌లో రిటైల్ & హోల్‌సేల్ విక్రయాలు

**ఆకుకూరల ధరలు (కిలోకు)**

| ఆకుకూర | ధర (రూ.) |
|---|---|
| చుక్కకూర | 300 |
| పాలకూర | 150 |
| గోంగూర | 200 |
| తోటకూర | 250 |
| బచ్చలకూర | 400 |
| కొత్తిమీర, పుదీనా | డిమాండ్‌పై |



## గట్లపై కూరగాయలు.. అదనపు ఆదాయం

### బొబ్బిలి రైతుల వినూత్న పద్ధతి



- వరి పంటతో పాటు గట్లపై అపర్ణాలు, తీగ జాతి కూరగాయల సాగు
- చిక్కుడు, కంది, మునగ, అరటి, బంతి, బీర, బీన్స్ వంటి పంటలు
- ప్రధాన పంటకు కీటకాల నివారణలో సాయం
- స్థానిక మార్కెట్లో విక్రయాలు – 5 నుంచి 10 వేల వరకు అదనపు ఆదాయం
- వ్యవసాయ శాఖ ప్రోత్సాహం – రాయితీపై విత్తనాలు



బోరవ చిక్కుడు



అరటి



మునగ



బంతి

**ఈ పద్ధతి వల్ల లాభాలు**

- ✔ అదనపు ఆదాయం
- ✔ కుటుంబ అవసరాలకు కూరగాయలు
- ✔ ప్రధాన పంటకు కీటకాల నివారణ
- ✔ మట్టిసారవం మెరుగుదల
- ✔ ఆర్థిక స్థిరత్వం

## ఏడాదికి 9 పంటలు.. నిత్యం నికర ఆదాయం



శతాబ్దాల నాటి కాకతీయుల వైభవానికి సజీవ సాక్ష్యం ఖిలా వరంగల్. రాతి స్తంభాలు, ఏకశిలా తోరణాలు, పురాతన కోటగోడల మధ్య పచ్చని పంటమడులు కనువిందు చేస్తున్నాయి.

- పాలకూర, తోటకూర, బచ్చలికూర, కొత్తిమీర, మెంతికూర వంటి విభిన్న రకాల ఆకుకూరల సాగు
- ఏడాదికి 8 నుంచి 9 సార్లు పంటలు
- చిన్న ఎకరాల్లో ప్రణాళికాబద్ధంగా సాగు
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు
- ఖిలా వరంగల్‌కు హరిత శోభ
- నేలతల్లి నమ్ముకుని సాగు – రైతుల సరికొత్త చరిత్ర





> “ పెద్ద పంటతో భారీ ఆదాయం కోసం ఎదురుచూసే కన్నా, చిన్న చిన్న పంటల ద్వారా నిరంతర ఆదాయం పొందడం మేలు.. ”
>
> – రైతు వెంకటేశ్వరరావు